(సమగ్ర తెలుగు దినపత్రిక)

ప్రజావేదిక

PRAJA VEDICA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 3 సంచిక : 195 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 24-09 - 2025 పేజీలు : 6

Digital Edition

మిషన్ భగీరథతో 42 వేల కోట్లు వృధా

- ఒక్క ఇంటికీ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు
- రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ ప్రభుత్వం
- మంత్రి వివేక వెంకటస్వామి విమర్శలు

వివరాలు 2 లో..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు.

కుంభమేలా చేసుకున్న పుణ్యమేంది.. మేడారం చేసుకున్న పాపమేంది

- ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే
- కేంద్రానికి సిఎం రేవంత్ డిమాండ్
- మేడారం సందర్శన..అభివృద్ధి పనులపై సమీక్ష
- జాతర లోగా పనుల పూర్తికి ఆదేశాలు
- గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు
- నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి

వార్త 2లో

ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

- లక్షల కోట్లు అప్పులు చేసి ఆగం చేసారు
- మండిపడ్డ డిప్యూట సిఎం భట్టి విక్రమార్క

వివరాలు 2 లో..

రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు.

కెసిఆర్ ఇచ్చిన నిధులతోనే బీర్కూర్ అభివృద్ధి

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

నిజామాబాద్

:గత ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన నిధులతోనే బీర్కూర్‌ను అభివృద్ధి చేశానని ప్రస్తుత ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గతంలో ఎన్నో విధాలుగా నియోజకవర్గానికి నిధులు తీసుకుని వచ్చానని అన్నారు. బీర్కూర్ ఎస్సీ వాడలో రూ.65 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు-చేసిన సభలో మాట్లాడారు. సొంత స్థలాలు ఉన్నవారు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు బోనస్ ఇచ్చే ఆలోచనలో ఉందని చెప్పారు. ఆగ్రో చైర్మన్ కాసుల బాల్ రాజ్, సొసైటీ- ఇన్‌ఛార్జి చైర్మన్ రాములు, శంకర్, శశికాంత్, రాములు, కాంతు రెడ్డి, బస్వరాజ్, రఘు, పాల్గొన్నారు.

2 లో..

మేమంతా గిరిజనేతరులమే

మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు
మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన
స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం

2 లో..

కెటిఆర్‌కు అరుదైన గౌరవం

తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం

వరంగల్‌లో కొత్తగా వెల్‌నెస్ సెంటర్

ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,

వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వం సైన్యాధారిత ఉద్యోగులు, పింఛన్ పొందే పౌరులకు మరింత మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడానికి కొత్త సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ వెల్‌నెస్ సెంటర్ ని ఆమోదించింది. ఈ సౌకర్యం ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్‌లకు ఉపయోగపడనుంది. అయితే, సీజీఎచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌లో ప్రాథమిక క్షఉ చికిత్సలు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంటాయి. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ కార్యక్రమం ప్రారంభించడం, ఉద్యోగుల సంక్షేమం, సామూహిక

ఆరోగ్య పరిరక్షణపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను మళ్ళీ ప్రస్తావిస్తుంది. ఇది 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' దార్శనికతకు సాక్ష్యంగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వరంగల్‌లో కొత్త వెల్‌నెస్ సెంటర్ ఆమోదం పొందిన విషయాన్ని ఎక్స్ లో పోస్ట్ చేశారు కిషన్ రెడ్డి. ఈ కొత్త సౌకర్యం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుండటం, ప్రాంతీయ ఆరోగ్య రంగానికి కీలక చొరవగా ఉంటుంది.

వివరాలు 2 లో..

నల్గొండ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డానే

ప్రజావేదిక
బుధవారం
24 సెప్టెంబర్ 2025

కుంభమేలా చేసుకున్న పుణ్యమేంది..మేడారం చేసుకున్న పాపమేంది

ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే

కేంద్రానికి సిఎం రేవంత్ డిమాండ్

మేడారం సందర్శన..అభివృద్ధి పనులపై సమీక్ష

జాతర లోగా పనుల పూర్తికి ఆదేశాలు

గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు

నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి

ములుగు,

ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు- తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. సమ్మక్క- సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క - సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం.

ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టు-కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు- స్పష్టం చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని-కై-నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను చేస్తున్నాం అని స్పష్టం చేశారు. మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశించారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్రంపై విరుచుకుపడిన సీఎం రేవంత్ రెడ్డి, కుంభమేళాకు వేలకోట్లు- ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు నిధులు ఎందుకు ఇవ్వడంలేదు? జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. మహాజాతర సమయంలో తిరిగి వచ్చి, ఈ జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని భక్తులకు హామీ ఇచ్చారు.చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజారులను సత్కరించారు. అలాగే ఆయన నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి సమర్పించారు.

మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా

ఒక్క ఇంటికీ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు

రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ ప్రభుత్వం

మంత్రి వివేక వెంకటస్వామి విమర్శలు

మంచిర్యాల

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుందని విమర్శించారు. మందమర్రి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు మంగళవారం కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అక్రమ కేసులు, అక్రమ అరెస్ట్‌లతో కేసీఆర్ రాచరిక పాలన సాగించాడని విమర్శించారు. పదేండ్లలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8లక్షల కోట్ల అప్పుకు నెలకు రూ.5 వేల కోట్ల వడ్డీ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం బీఆర్ఎస్ లీడర్లకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ఆక్షన్‌లో పాల్గొనకుండా చేసిందని.. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మందమర్రి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉండేవని.. తానొచ్చాక 50 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేపట్టానని తెలిపారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం పెద్ద పెద్ద కట్టడాలు నిర్మించిందని ఆరోపించారు.అమృత్ స్కీంతో మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కలుగుతుందని చెప్పారు.

కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

లక్షల కోట్లు అప్పులు చేసి ఆగం చేసారు

మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

ఖమ్మం

రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు.

కెటిఆర్‌కు అరుదైన గౌరవం

తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం

హైదరాబాద్,

):తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ- మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ- ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో (÷ఖఈ÷ూఉ)లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీ-ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో -టె-క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో ఆయన భాగస్వామ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

నల్గొండ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డానే

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం: కోమటిరెడ్డి

నల్లగొండ

బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలయ్యిందని..అది మునిగిపోయే నావ అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన.. నల్గొండ జిల్లాలో ఓ నాయకుడు ఉన్నాడు.. ఎప్పుడూ గెలిచిన రెండు వేల లోపు మెజార్టీనే ఇక మళ్ళీ గెలవడని జగదీష్ రెడ్డిని ఉద్దేశించి సెటైర్ వేశారు. నల్గొండ గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.. కాంగ్రెస్ కండువా మోసే నిఖార్సైన కార్యకర్తలే పార్టీకి బలం అని చెప్పారు. 30 ఏళ్లుగా తనను అక్కున చేరుకున్న కార్యకర్తలకు ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేనన్నారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్యత కార్యకర్తలదేనని చెప్పారు. గ్రామీణ రోడ్లు అన్ని డబుల్ రోడ్లుగా మారుస్తా .. విద్యా,వైద్యంలో ఇంకా మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా వంద శాతం కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలని చెప్పారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

మేమంతా గిరిజనేతరులమే

మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు

మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన

స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ

ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మేమంతా గిరిజనేతరులమే.. మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు అంటూ మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం ఇచ్చింది. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరఫు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

అంబేద్కర్ పూలే మహాజన సంఘం జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న పర్యవేక్షణలో సేవా స్ఫూర్తి

మరిపెడ సెప్టెంబర్ 23 ప్రజా వేదిక ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో స్వస్త నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించబడింది.ఈ శిబిరంలో అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న పర్యవేక్షణలో, అంబేద్కర్ పూలే మహాజన సంఘం మరిపెడ మండల సభ్యులు గంగుల వెంకటేష్ రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్వీఎస్ ఆచార్యులు హెల్త్ సూపర్వైజర్ డి వీరయ్య హెల్త్ అసిస్టెంట్ జి నర్సయ్య హెల్త్ అసిస్టెంట్, ఆశ వర్కర్ లలిత, అంబేద్కర్ పూలే మహాజన సంఘం సభ్యులు చింత దిలీప్, తప్పెట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం 20 యూనిట్ల రక్తం సేకరణ

మరిపెడ సెప్టెంబర్ 23 ప్రజా వేదిక ప్రతినిధి

మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో స్వస్త నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.
ఈ శిబిరంలో మొత్తం 20 యూనిట్ల రక్తం సేకరించబడింది. కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ హితీష్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్ తాజ్జుద్దీన్, ఉప్పల వెంటేశ్వర్లు, ఆశ నోడల్ ఆఫీసర్ సక్కుబాయ్, సూపెర్వైసర్ మంగమ్మ, కృష్ణ, ఆచార్యులు సుదర్శన్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

-కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ పిలుపు
నేలకొండపల్లి సెప్టెంబర్ 23 ప్రజా వేదిక బ్యూరో

కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఏర్పడి 28 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ రెండవ తేదీన ప్రతి దళితవాడలో జరిగే సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలో కెవిపిఎస్ నేలకొండపల్లి మండల కమిటీ సమావేశం సంఘం అధ్యక్షుడు పొట్టపెంజర స్టాలిన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కుల వివక్షత, అంటరానితనం, దళితులపై దాడులు వంటి అనేక సమస్యలపై కెవిపిఎస్ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సామాజిక న్యాయం, అట్టడుగు వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కెవిపిఎస్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ కమిషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, దళితులకు స్మశాన స్థలం ఇవ్వాలని జీవో నెంబరు 12 35 కోసం ఉద్యమించి ఫలితాలు సాధించిందన్నారు. దళితులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు రెండు లక్షల 50 వేల రూపాయల ప్రోత్సాహకాలు అందించాలని డిమాండ్ చేస్తూ జీవో నెంబర్ 12 ను పోరాడి చట్టాలు సాధించిందని చెప్పారు. సామాజిక విప్లవ కవి గుర్రం జాషువా జయంతి ఈనెల 28న మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ కేసుల బాధితులకు న్యాయం చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పెండింగ్ నిధులు విడుదల చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. కెవిపిఎస్ 28 వసంతాల వేడుకలను పురస్కరించుకొని మహనీయుల జీవిత చరిత్ర ముఖ్యమైన ఘట్టాలు జీవోలు, చట్టాలు రాజ్యాంగ హక్కులపై సెమినార్లు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, మల్లేశ్వరరావు, గోపి, ఆంజనేయులు, నవీన్, ప్రసాద్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవసరమైన యూరియాను వెంటనే అందించాలి

పత్తి కింటా కి పదివేల
75 రూపాయలు నిర్ణయించాలి
పోడు భూములు సాగు చేసుకుంటున్నా రైతులపై
ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు ఆపాలి
పోడు సాగుదారులందరికీ పట్టాలి ఇవ్వాలి
అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్)

అశ్వరావుపేట సెప్టెంబర్ 23
(ప్రజావేదిక) ప్రతినిధి

అశ్వారావుపేటలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనుకూలమైనటువంటి పరిపాలన కొనసాగిస్తున్నామని మాటలు చెబుతూ మరోపక్క రైతుల కనీస అవసరాలు అయినటువంటి ప్రధానంగా యూరియా ఇతర ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైనాయి. అలాగే పత్తి కింటాల్ కి 10075 రూపాయలు చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే అమెరికా ఇంగ్లాండ్ ప్రభుత్వ చేసుకున్న ఒప్పందం ప్రకారం పత్తి దిగుమతి పై ఉన్న 11 శాతం సుఖాన్ని ఎత్తివేయటం దుర్మార్గమైన చర్య అందుకని పత్తిమీద 11 శాతం సుఖాన్ని తిరిగి పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

రాష్ట్రంలో పోడు భూముల సమస్య కూడా రోజురోజుకు తీవ్రమవుతుంది. ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం ప్రకారం గిరిజన గిరిజన ఇతర పేదలకు పట్టాలు ఇవ్వాల్సి ఉండగా గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మొక్కుబడిగా కొంతమందికే పట్టాలి ఇచ్చి చేతులు దులుపుకోవడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టాలు ఇవ్వకపోగా పోడు సాగుదారుల మీద దౌర్జన్యాలు పెరిగాయి. అందుకని సాగులో ఉన్న ప్రతి పోడు సాగుదారుడికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే పోడు భూముల్లో సాగు చేసిన పత్తిని మొక్కజొన్న పంటలను విధ్వంసం చేస్తున్నారు అడ్డుబోయిన సాగుదారుల మీద దౌర్జన్యం దాడులు చేస్తున్నారు అధికారులు వెంటనే స్పందించి పోడు సాగుదారులకి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, పార్టీ మండల నాయకులు ధర్ముల శ్రీరాములు, కుంజా అర్జున్ కంగాల భూలక్ష్మి కారం మల్లేష్ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ మండల నాయకులు వాసం పోతురాజు సున్నం రామారావు మారుతి కుర్రయ్య పొట్ట సోమరాజు కొమరం భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు రావని మిషన్ భగీరథ కార్మికుడు ఆత్మహత్య

కూసుమంచి, సెప్టెంబర్ 23 ప్రజావేదిక బ్యూరో :

వేతనాలు రావని మిషన్ భగీరథ కార్మికుడు చందన బోయిన గాంధీ (32) ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ కార్మికులకు నాలుగు నెలల నుండి ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు సమ్మె నోటీస్ ఇచ్చి సోమవారం నుండి మోటర్లు ఆఫ్ చేశారు. దీంతో మంగళవారం సమ్మెలో పాల్గొన్న గాంధీ వేతనాలు రావని బాధతో ఇంటికి వెళ్లి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది గమనించిన తోటి కార్మికులు మృతదేహంతో పాలేరులోని ఫిల్టర్ బెడ్ వద్ద పెట్టి ఐదు గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు సర్ది చెప్పి న్యాయం చేస్తామని పంపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాల తయారీ ముఠా అరెస్టు

-రిమాండ్ కు తరలింపు
కూసుమంచి ఎస్ఐ నాగరాజు

కూసుమంచి, సెప్టెంబర్ 23 ప్రజావేదిక బ్యూరో
కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన కొంతమంది రైతుకు పట్టాదారు పాస్ బుక్స్ ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని నకిలీ పట్టాదారు పాస్ బుక్స్ తయరు చేసి ఇచ్చారనిజక్కేపల్లి గ్రామానికి చెందిన కళ్ళెం అంజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున గంగాబండ తండ ప్లై ఓవర్ దగ్గర నకిలీ పాస్ పుస్తకాల తయారీ చేస్తున్న ఐదుగురు ముఠా సభ్యులనుకూసుమంచి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. నిందుతుల నుండి రెండు కార్లు,10 నకిలీ పట్టాదారు పాస్ బుక్స్ స్వాదినం చేసుకునట్లు తెలిపారు.

నిందితుల వివరాలు.
1. కొత్త జీవన్ రెడ్డి, 53 సం.లు, జక్కేపల్లి గ్రామము కూసుమంచి మండలం.
2 .కొండూరి కార్తీక్ 36సం, గార్ల బయ్యారం, మహబూబాద్ జిల్లా ప్రస్తుతం సాయిగణేష్ నగర్, ఖమ్మం
3.పారిపత్తి సాయి కుశాల్, :28 సం.ల, టిచర్స్ కాలనీ, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
4, జక్కపల్లి వరప్రసాద్ 39 సం. ఇందిరా నగర్ కాలనీ, లక్ష్మీదేవిపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
5.నందమూరి లక్ష్మన్ రావు:43 సం. బొక్కలగడ్డ, మంచికంటి నగర్, ఖమ్మం, ప్రస్తుతం మసీద్ ఏరియా, ఏ కె ప్రింటింగ్స్, సారాపాక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, స్వాదినపరచుకున్న సొత్తు వివరములు
1. టియస్ 28 %ఖ% 8811 మహింద్రా థార్ కారు2. టిజీ 28 3779 గల ఏర్టిగా కారు3. తయారు చేసిన దొంగ పట్టాదారు పాస్ బుక్స్-10.

లకారం ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి కి ప్రణాళికలు.

-బౌద్ధక్షేత్రం వద్ద ఇరిగేషన్ అధికారులతో స్పెషల్ ఆఫీసర్ సమీక్ష
నేలకొండపల్లి సెప్టెంబర్ 23 ప్రజా వేదిక బ్యూరో

దక్షిణ భారతదేశంలో కెల్లా అతి పెద్దదైన బౌద్ధక్షేత్రం ను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ మంగళవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి బౌద్ధక్షేత్రం ను సందర్శించారు. బౌద్ధక్షేత్రం ను అనుకుని ఉన్న చెరువు ను పర్యాటక రంగం పరంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు గురించి చర్చించారు. ఖమ్మం లోని లకారం ట్యాంక్ బండ్ తరహాలోనే అభివృద్ధి చేయాలని అందుకు తగ్గట్టుగా పనులపై సమీక్ష జరిపారు. చెరువులో బోటింగ్, వాకింగ్ ట్రాక్, జిమ్ ఏరియా, ప్లాంటేషన్, చిల్డ్రన్ పార్క్ తో పాటు ఇతరత్రా అభివృద్ధి పనుల పై స్పెషల్ ఆఫీసర్ చర్చించారు. పర్యాటకులను ఆకట్టుకునేలా అభివృద్ధి ఇంకా ఏం చేయాలి. అనే విషయాలను సుదీర్ఘంగా చర్చించిన అనంతరం ప్రతిపాధనలు.

సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు, జెఈ లు మదీనా, రుత్విక్, సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖమ్మం రూరల్ మండలం ఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం సెప్టెంబర్ 23 ప్రజా వేదిక బ్యూరో

నేడు ఖమ్మం రూరల్ మండలం

ఆరెంపుల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ. ఉంటుందని తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబుర దయాకర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు ఈ నెల 24వ తేదీన అనగా బుధవారం (రేపు) ఉదయం 11.30గంటలకు ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. కావున ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఆయా ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరుతున్నాం.

గమనిక : లబ్ధిదారులు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకుని రాగలరు.

తుంబూరు దయాకర్ రెడ్డి
మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి



గిడ్డంగుల సంస్థ ఉద్యోగులతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్..

ఖమ్మం సెప్టెంబర్ 23 ప్రజా వేదిక బ్యూరో

ఖమ్మం పెద్దతండా లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ నుంచి రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సంస్థ ఉద్యోగుల తో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన వారికి తగు సూచనలు,సలహాలు అందించారు.ముందుగా గిడ్డంగుల సంస్థ ఉద్యోగులు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.గిడ్డంగుల సంస్థ ఉద్యోగులకు బోనస్ ఇస్తామని ఆయన అన్నారు..ఇంకో 5000 ఎం టి ఎస్ పూర్తి అయితే రాష్ట్ర వ్యాప్తంగా వంద శాతం అక్యుపెన్సీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ సాధించినట్లే అన్నారు.ఇందులో అందరూ బాగా పని చేశారని ఇంకా బాగా పని చేయాలని ఆయన తెలిపారు.అందరూ ఆర్.యం. లు స్టోరేజ్ చార్జెస్ పెండింగ్ త్వరగా వసూలు చేయాలన్నారు.తద్వారా కార్పొరేషన్ ను అభివృద్ధి లో నడిపించాలని చెప్పారు.హైదరాబాద్ రీజిన్ లో స్టోరేజ్ చార్జీలు ఎక్కువ పెండింగ్ ఉన్నాయన్నారు.గోడౌన్ లో నిల్వ ఉన్న స్టాకును టైమ్ టు టైమ్ పురుగుల రాకుండా కాపాడాలని పురుగులు లేకుండా పి డి ఎస్ పంపాలని ఆయన

చెప్పారు..అందరం కలిసి పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడదామని ఆయన పిలుపునిచ్చారు..

ఘనంగా పోషణ మాసోత్సవాలు

అనంతగిరి సెప్టెంబర్ 23 ప్రజావేదిక ప్రతినిధి

మండల కేంద్రంలోనీ రైతు వేదికలో మంగళవారం రోజున పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగా ఆధ్వర్యంలో నిర్వహించగా తహశీల్దార్ హిమబిందు, వైద్యాధికారిని పుష్పలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషకాహార లోపం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదన్నారు.ప్రతి అంగన్వాడి టీచర్ తన పరిధిలో ఉన్న బాలింతలు,గర్భిణీ స్త్రీలు ,చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను తెలియజేయాలని తెలిపారు.ఆకుకూరలు ,పప్పులు, గుడ్లు, పాలు వంటివి తీసుకోవడం ద్వారా లభించే ప్రోటీన్స్, విటమిన్స్ ,మినరల్స్ మన శరీర రక్షణకు ముఖ్యమైనవని అన్నారు.వీటి గురించి సమాజంలో అవగాహన పెంచి పోషణ లోపం లేని సమాజం నిర్మించడానికి అందరం కృషి చేయాలని తెలియచేశారు. సూపర్వైజర్ మంగ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబరు నెలలో పోషణ మాస వారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు.పోషకాహార లోపం లేని సమాజం కోసం ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు.అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు,బాలింతలు, కిశోర బాలికలు,పిల్లలకు

పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించామన్నారు.ఇందులో భాగంగా,ఆరోగ్యానికి అవసరమైన ఆహారపు అలవాట్లు,పోషక విలువల గురించి వివరించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు చేశారు.అనంతరం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.

మెట్రోరైల్ ఎక్కాలంటే కుస్తీ పట్టాల్సిందే!

హైదరాబాద్ మెట్రోరైల కూర్చోవడానికి సీటు సంగతి దేవుడెరుగు! అసలు బోగీలోకి ఎక్కేందుకు ఎంతమందిని మీరు తోసుకెళ్లారు%ొ% మిమ్మల్ని ఎంతమంది తోసారో గుర్తుందా? అంత రద్దీ పెరిగిపోయింది. ఉదయం, సాయంత్రం ఆఫీసు వేళల్లో అయితే కాలుపెట్టే ఖాళీ కూడా ఉండదు. ఆ రద్దీ తట్టుకోలేక ఊబర్, ఓలా వంటి క్యాబ్ సర్వీసుల్ని వినియోగించుకోవడమో, ఆర్టీసీ బస్సులు ఎక్కేయడమో తప్పట్లేదు.

2017 నవంబర్ 18న మొదటి ఎల్ అండ్ టీ నిర్వహణలో మెట్రోరైల్ పట్టాలెక్కింది. అప్పటి నుంచి కేవలం మూడు బోగీలతోనే నడుస్తోంది. ట్రిప్పుల సంఖ్యను పెంచుతుందే తప్ప, బోగీల సంఖ్యను మాత్రం పెంచలేదు. ఫలితంగా రద్దీ వేళల్లో మెట్రో స్టేషన్లలో వందల సంఖ్యలో ప్రయాణీకులు వెయిట్ చేస్తూ కనిపిస్తుంటారు. టిక్కెట్ రేట్లను పెంచినా, మెట్రోకు అలవాటైన ప్రయాణీకులు త్వరగా గమ్యస్థానాలకు చేరొచ్చనే కారణంతో ఆ ప్రయాణాన్నే ప్రిఫర్ చేస్తున్నారు. రోజుకు ఐదు లక్షలమంది ప్రయాణిస్తున్నా, ప్రయాణీకుల పూర్తి అవసరాలు తీరట్లేదు. దాన్ని సవరించే ప్రయత్నాలను ఎల్ అండ్ టీ సంస్థ ఈ 8 ఏండ్లలో చేపట్టనూ లేదు. నష్టాలంటూ ఏటా కొత్త పల్లవి అందుకుంటూనే ఉంది. బహుళ ప్రయోజనార్థం ప్రభుత్వం ఎల్ అండ్ టీ సంస్థకు వేల కోట్లు విలువైన 424 ఎకరాల భూమిని కేటాయించింది. దానిలో 267 ఎకరాలను వివిధ వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించుకునే అవకాశం ఉంది.

నిర్మాణ సమయంలో ఆ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ఎల్ అండ్ టీ సంస్థ ఆమేరకు ఒప్పందాలు కూడా చేసుకుంది. మెట్రో స్టేషన్ల వద్ద రోడ్డు పక్కన ఉండే ఫుట్‌పాత్‌లను పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారు. ప్రారంభంలో ఉచిత పార్కింగ్ అని చెప్పి, ఇప్పుడు గంటల లెక్కన చార్జీలు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రకటనల పేరుతో భారీగా చార్జీలు వసూలు చేస్తున్నారు. మెట్రో స్టేషన్లలో షాపుల్ని అద్దెలకు ఇచ్చారు. అయితే కొన్నిచోట్ల మెట్రోస్టేషన్లలో వాణిజ్య కేంద్రాలు ఖాళీగా ఉన్నాయి. ఆయా ప్రాంతాలను బట్టి కిరాయిలను నిర్ణయించకుండా, అన్ని ప్రాంతాలకూ యూనిఫామ్‌గా చదరపు అడుగుల లెక్కన లీజు రేట్లు నిర్ణయించారు. ఆ రేట్లు గిట్టుబాటు కానందున, వాటిని తీసుకొనేందుకు వ్యాపార సంస్థలు ఆసక్తి చూపలేదు. ఫలితంగా కొన్ని స్టేషన్లలో షాపులు ఖాళీగా మిగిలిపోయాయి.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత బస్సు పథకం వల్ల మెట్రోలో ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) తగ్గిందంటూ మరో కారణాన్ని కూడా ఎల్ అండ్ టీ అధికారులు చెప్పుకొస్తున్నారు. దీనిపైనా తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. వాస్తవానికి మెట్రోరైల్‌లో ఓఆర్ పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సిటీలో దాదాపు వెయ్యి బస్సు సర్వీసుల్ని తగ్గించేసింది. సకాలంలో బస్సులు లేకపోవడంతో ప్రయాణీకులు గత్యంతరం లేక మెట్రోలోనే ప్రయాణం చేస్తున్నారు. సిటీలో ట్రాఫిక్ రద్దీని తట్టుకోలేక ఐటీ ఉద్యోగులు పూర్తిగా మెట్రోరైల్‌లోనే ప్రయాణం చేస్తున్నారు. ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోలేని ఎల్ అండ్ టీ సంస్థ నష్టాలంటూ పాత పల్లవినే ఏటా ఎత్తుకుంటున్నదని రవాణారంగ నిపుణులు చెప్తున్నారు.

విస్తరణకు నో

ఎల్ అండ్ టీ సంస్థ మొదటి నుంచి మెట్రో విస్తరణకు అడ్డుపడుతూనే ఉంది. కేవలం లాభసాటి రూట్లలో మాత్రమే ఆసక్తి చూపుతోంది. ప్రభుత్వం ప్రజారవాణా కోణంలో ఏర్పాటు చేసే రూట్లలో విస్తరణకు సహకరించేందుకు సుముఖత వ్యక్తం చేయట్లేదు. ఇదే విషయాన్ని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో మీడియా ఎదుట ప్రస్తావించారు. ఇప్పటికే ఏటా నష్టాలంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్న ఎల్ అండ్ టీ సంస్థతో ఒప్పందం చేసుకుంటేనే మెట్రో విస్తరణకు అనుమతులు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఈ విషయంలో కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి ప్రమేయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

అంతర్జాతీయ స్థాయిలో ఓపెన్ బిడ్డింగ్‌కు అవకాశం ఉన్నప్పుడు ఎల్ అండ్ టీకే నామినేషన్ పద్ధతిలో పనుల్ని ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. ఈ ఒత్తిడి తేవడం వెనుక కేంద్ర ప్రభుత్వ ప్రయోజనాలను ఆయన అనుమానించారు. ఎల్ అండ్ టీ సంస్థ ఒప్పందం ప్రకారం పూర్తి స్థాయిలో మెట్రోరైల్ తొలిదశ ప్రాజెక్ట్‌ను ఇప్పటికీ అందుబాటులోకి తెలేదు. కానీ విస్తరణ పనుల అప్పగింతకు కేంద్ర ప్రభుత్వ పెద్దలతో రాష్ట్రంపై ఒత్తిళ్లు తెస్తున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎల్ అండ్ టీ, గత ప్రభుత్వం తప్పులు చేస్తే, హైదరాబాద్ ప్రజలు ఎందుకు శిక్షకు గురికావాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన కామెంట్ ఈ ఒత్తిళ్ల ఫలితమేనని తెలుస్తోంది.

మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్,ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి.

కూసుమంచి సెప్టెంబర్ 23 ప్రజా వేదిక బ్యూరో

మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ, కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మరణించారు. నాటి నుంచి నేటి వరకు ఇంటూరి శేఖర్,యోగక్షేమాలు తెలుసుకుంటూ, వారికి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పిస్తూ, నేడు మరొక్కసారి వారి కుటుంబాన్ని పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు..

ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా , తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బాసబోయిన వీరన్న , నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నాం బ్రహ్మయ్య, డిసిఎంఎస్ డైరెక్టర్ నాగు బండి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్, మాజీ సర్పంచులు బానోత్ కిషన్ నాయక్, రాయబారపు స్వాతి-రమేష్,కొండ సత్యం,పడిశాల గోపి ఎస్సీ సెల్ గోపె రాము యూత్ ప్రెసిడెంట్ తంగేళ్ల బుచ్చిబాబు సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు, దాసరి బాలకృష్ణ, వడ్త్యా సైదులు, కొండపల్లి సతీష్,మాజి గుడి చైర్మన్ బొడ్డు నరేందర్, నాయకులు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు (%జీఎ%) కిరణ్ రెడ్డి ,బులికొండ వెంకన్న , వడ్త్యా రాజేష్,

వడ్త్యా లాలు,గూగుల్ రామారావు, ఇంటూరి ఉమేష్,హరీష్,బానోతు రవి,నలగంటి నాగయ్య, దాసరి వెంకన్న,ప్రసాద్,వడ్త్యా జగిత్యా, దోమల కోటి, ఆడెపు వెంకటేష్,కుమార్కుట్ల వీరభద్రం ,బాలబోయిన వీరబాబు కొండ వెంకన్న, కొండం నాగయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు..